కథ

# అనగనగా ఓ రచయిత

చెన్నూరి రాంబాబు

“అగ్నిసాక్షిగా ఏడడుగులు నడవడంతో ప్రారంభమైన వైవాహిక జీవితం ఏడేడు జన్మల వరకూ కొనసాగడం అనే భావన మనకు భారతీయ వైవాహిక బంధంలోనే కనిపిస్తుంది. ఒకరంటే ఒకరికి తెలియని ఇద్దరు వ్యక్తులు తమ జీవితాలనుకలిసి పంచుకోవటమనే ఒక అనిర్వచనీయ అనుభూతిని ఆవిష్కరించే ఒక మహోత్కృష్ట సంస్కృతికి మనమందరమూ శిరస్సు వంచి నమస్కరించాలి.”

ఇలాసాగిన ఆ వాక్ప్రవాహానికి జేజేలు పలుకుతూ కరతాళధ్వనులతో తమ అభినందనలను కళాశాల ప్రాంగణం అంతా మార్మోగేలా తెలియజేశారు, అక్కడ హాజరయిన విద్యార్థులంతా...

ఆ కరతాళధ్వనుల మధ్య కళాశాల యాజమాన్యం ప్రతినిధులు వెంటరాగా అందరికీ వీడ్కోలు పలుకుతూ సెలవు తీసుకున్నాడు ప్రముఖ రచయిత మోహన్. అప్పటికే కథలు, నవలలు, వ్యక్తిత్వ వికాస వ్యాసాలు, కాలమ్‌లు, యాత్రా సాహిత్యం ఇలా సాహిత్యం అన్ని పార్శ్వాలలోనూ తనది అంటూ ఒక ముద్రని సృష్టించుకుని, ఎంతో మంది పాఠకులకు ఆరాధ్యుడిగా మారిన మోహన్‌కు, కారులో కూర్చోగానే, ఆలోచనలు అతడిని ఒక్కసారిగా ఉక్కిరి బిక్కిరి చేశాయి.

వివాహ బంధపు మధురిమలను వినసొంపుగా వివరించిన తను తన జీవితంలో ఎందుకింత అసంతృప్తికి లోనవుతున్నాడని ప్రశ్నించుకొన్నాడు. లోపం ఎక్కడుంది తనలోనా, లక్ష్మిలోనా అనుకుంటూ సెల్‌ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. ఇంటి దగ్గర్నించి రెండు మిస్స్‌డ్ కాల్స్, రాగిణి దగ్గర నుంచి రెండు మిస్స్‌డ్ కాల్స్ కనిపించాయి. రాగిణి....ఆ పేరు తలుచుకోగానే మోహన్‌కి ఒక్క చల్లని పిల్ల తెమ్మెర స్పృశించిన అనుభూతి కలిగింది. పరిచయమై పదినెలలే అయినా ఎందుకిలా తనని వెంటాడుతోంది రాగిణి. మనసులో రేగే ఇలాంటి ఎన్నో అలజడులను పాఠకలోకం మీదకు వదిలిన తను కూడా చివరకు ఈ కల్లోలంలో చిక్కుకుంటున్నాడా అని ఒక్క క్షణం తనను తాను ప్రశ్నించుకున్నాడు. ఎడారిగా మారుతున్న తన జీవితంలో రాగిణి ఓ అందమైన ఒయాసిస్సులా ప్రవేశించింది అని సమాధాన పరచుకున్నాడు.

వైవాహిక జీవితంలో స్తబ్ధత ఏర్పడడం అనేది చాలా మంది జీవితాల్లో జరుగుతుంది. ఒక రచయితగా చాలా మంది జీవితాల్లో దాన్ని గమనించాడు తను. రచయితగా ఎదుగుతున్న కొద్దీ లక్ష్మికి దూరంగా జరగటం ప్రారంభమయింది. లక్ష్మి కూడా ఒకప్పుడు తన పాఠకురాలే. తనని వలచి వెంటాడి మరీ చేసుకుంది. తన ఎదుగుదలలో తనూ ఓ భాగమైంది కానీ, తరవాత రోజుల్లో లక్ష్మిలో ఏదో అభద్రతా భావం చోటు చేసుకుంటుందన్న అనుమానం తనలో మొదలైంది. దానికి తోడు పెళ్లై పదేళ్లయినా పిల్లలు లేకపోవటం తన మీద ప్రభావం చూపకపోయినా, లక్ష్మిలో దాని తాలుకు ఆవేదన కనిపిస్తోందని గ్రహించాడు మోహన్.

అలాంటి సమయంలో మోహన్ జీవితంలో ఒక ఝుంఝూమారుతంలా ప్రవేశించింది రాగిణి. మొదట్లో మోహన్ పెద్దగా పట్టించుకోక పోయినా కథ రాయటం అనే దాని మీద ఆ అమ్మాయికున్న శ్రద్ధ, తపన, దీక్ష ఇవన్నీ అతన్ని ముగ్ధుణ్ణి చేశాయి. “నాకు కథ రాయటం నేర్పండి సార్” అని అమాయకంగా అడిగిన రాగిణి కేవలం పది నెలల వ్యవధిలో పేరున్న పత్రికలో పదికి పైగా కథలు రాసింది. అది తలుచుకున్నప్పుడల్లా మోహన్ పారవశ్య మోహనుడవుతాడు.

అదేమిటో రాగిణి మోహన్‌కు దగ్గరవుతోంది గానీ, మోహన్ మాత్రం రాగిణికి దగ్గర కాలేకపోతున్నాడు. స్వేచ్ఛగా అతని ఇంటికి వస్తుంది కానీ, తనని ఎప్పుడూ వాళ్ల ఇంటికి తీసుకువెళ్ళదు. పైపెచ్చు మోహన్ అడిగినా కూడా “సమయం వచ్చినప్పుడు నేనే మిమ్మల్ని ఇంటికి తీసుకువెళ్తాను మోహనా” అంటూ మూడీగా చెబుతుంది.

ఇంతకీ రాగిణి తన నవలా నాయికలా ఉంటుంది. మంచి ఒడ్డూ, పొడుగూ చిలిపిగా నవ్వే కళ్లూ, కట్టి పడేసే రూపం... మొదట్లో పట్టించుకోలేదు కానీ, ఇప్పుడిప్పుడు రాగిణిని గమనించడం మొదలు పెట్టాడు మోహన్.

“మొత్తానికి మంచి శిష్యురాలిని సంపాదించావు మోహన్. గురువు, శిష్యురాలు ఇద్దరూ పోటాపోటిగా రాస్తున్నారు.” తోటి రచయితల ప్రశంసల్లో అసూయ తొంగిచూసేది. దానికి ఎంతో గర్వంగా ఫీలయ్యేవాడు మోహన్.

రాగిణి అనుకున్న కథా వస్తువుని ఎలా ఒక కథగా మలచాలో రాసి చూపించే వాడు తను. కొత్తల్లో కథా రచనలోని ఒడుపుని, నేర్పుని తొందరగానే గ్రహించింది రాగిణి..

“సార్”తో ప్రారంభించి “మోహన్ మీరు చెప్పండి” అంటూ సమ్మోహనంగా పిలవటందాకా వచ్చింది. పాత్రల మధ్య ప్రేమ, ఆకర్షణలు సృష్టించే తనే ఆ ఆకర్షణలో పడిపోయాడు. ఇప్పుడు మోహన్ దాన్ని చాలాసార్లు వ్యక్తం చేద్దామనుకునేవాడు. కానీ, మంచివాడు అన్న ముసుగు తొలగించి తన అసలు స్వరూపాన్ని బయట పెట్టడం అనేది అంత సులభం కాదని గ్రహించాడు మోహన్. తన ఇష్టాల్ని అభివ్యక్తం చేసే సందర్భం కోసం ఎదురు చూస్తుండగా, ఇన్నాళ్లకి తగిలింది ఆ అద్భుత అవకాశం. వెంటనే దాని గురించి రాగిణికి చెప్పేయాలి అనుకున్నాడు. కమ్మేస్తున్న ఆలోచనలను చీల్చుకుంటూ ఇంటిదారిపట్టాడు మోహన్.



***

"ఎంతమంది కొత్త అభిమానులను సంపాదించారు" అన్న భార్య ప్రశ్నకు ఏమో అంటూ భుజాలెగరేస్తూ సమాధానం ఇచ్చాడు మోహన్...

"మర్చిపోయాను, మీరు ఫోను తీయట్లేదని మీ రాగిణి ఇంటికి ఫోను చేసింది. మీరు ఉన్నారా అని...."

మొహంలో ఎలాంటి ఫీలింగు లేకుండా చెప్పే లక్ష్మిని చూస్తే అనుమానం వస్తుంది మోహన్‌కి. లోపల అనుమానాలున్నా పైకి నటిస్తుందా అని... ప్రస్తుతానికి దాన్ని గురించి వదిలేసి రాగిణికి ఫోన్ చేయాలని నిశ్చయించుకున్నాడు.

ఆ లోపునే మోహన్ ఫోన్ రింగయింది.

"చెప్పు రాగిణీ... ఏమిటి తెగ ఫోన్లు చేస్తున్నావు"

"ఈ వారం నవ్య చూశారా... కథల పోటీ పడింది. థీం కూడా మీకు ఫోన్‌లో చెప్పేస్తున్నాను. వింటున్నారా మోహనా..."

"వినకపోతే నన్ను వదులుతావా?"

"నేను కథ పంపించక పోతే మీరు ఊరుకుంటారా"

"అది సరేకానీ... అంతకన్నా ముఖ్యమైన విషయం"

"సరే చెప్పండి"

"కొత్త సంవత్సరం రోజున ఢిల్లీలో అఖిల భారత రచయితల సమ్మేళనం జరగబోతోంది.. అందులో నేనొక సీనియర్ రచయితగా, నువ్వొక వర్ధమాన రచయితగా పాల్గొనబోతున్నాం. నీ పేరు ఒప్పించటానికి చాలా కష్టపడాల్సి వచ్చింది."

"ఫెంటాస్టిక్ మోహనా, ఒక ఇప్పుడు నా థీం గురించి చెప్పొచ్చా"

"నన్ను వదిలి పెట్టవు కదా...

"మా ఇంటికి రోజూ ఓ బిచ్చగాడు వస్తూవుంటాడు. అతణ్ణి అడిగి ఓపిగ్గా అతని కథ తెలుసుకున్నాను.. ఒకసారి నేను రాసింది మీరు దిద్దితే..."

"ఇక అర్థమయింది... ఎల్లుండి ఆఫీస్‌కు వచ్చేయి... స్క్రిప్ట్ ఒకసారి చూసేసి పోస్ట్ చేసేద్దాం."

"అయ్యాయా మీ సొల్లు కబుర్లు రాగిణితో" చురుగ్గా అడిగింది లక్ష్మి....

లక్ష్మి మిగిలిన అన్ని విషయాలు అడగక పోయినా ఆమె చూపులో ఎన్నో అర్థాలు కనిపించాయి మోహన్‌కి. "తప్పు చేస్తున్నానా" ఒక్కక్షణం ఆలోచించాడు. తన చుట్టూ ఆవరించిన చీకటిని ఛేదించిన కాంతిపుంజం రాగిణి... ఆత్మీయంగా మనసును తడిమే తోడు ఒకరుండటం తప్పు కాదని తనకితాను నచ్చ చెప్పుకున్నాడు.

***

"మిమ్మల్ని ఓ విషయం అడగొచ్చా" డైనింగ్ టేబుల్ మీద కంచాలు పెడుతూ అడిగింది లక్ష్మి.

"రాగిణికి ఎందుకంత ప్రాధాన్యం ఇస్తున్నారు అంటావు అంతేనా."

"నేను అనటం కాదు... అది మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోవాల్సిన విషయం."

"అయితే ఏమంటావు" విసుగ్గా అన్నాడు.

"మీరు మీ రచయితల కాన్ఫరెన్సుకు కూడా రమ్మని అడుగుతున్నారు... వాళ్లింట్లో ఏమనుకుంటారో అని ఆలోచించరే."

"అంత అసహ్యంగా ఆలోచిస్తారని నేననుకోవటం లేదు."

"మీ ఇష్టం. నేను చెప్పాల్సింది చెప్పాను." అంతటితో చర్చకు ఫుల్‌స్టాప్ పెడుతున్నట్టుగా అంది.

ఆ రాత్రి సరిగ్గా నిద్రపోలేకపోయాడు మోహన్.

***

కాసు ముందు గాలైనా కండిషన్లో ఉండవలసిందే అన ఓ సినీ కవి అన్నట్టు పరచుకున్న చల్లదనంతో పాటు మంద్రంగా వినిపిస్తోంది మ్యూజిక్ ఆ రెస్టారెంట్‌లో... జనం పల్చగా ఉన్నారు.

బేరర్ తెచ్చిన రెండు కాఫీ కప్పుల్లో షుగర్ క్యూబ్స్ వేసి కలపసాగింది రాగిణి. అదే సమయంలో రాగిణి కథని పూర్తి చేశాడు మోహన్. సెగలు కక్కుతున్న కాఫీ కప్పును మోహన్ ముందు ఉంచింది.

''అద్భుతంగా ఉంది నీ 'అంతర్ముఖుడు.' కేవలం కథలోని ముఖ్య పాత్రధారి అంతరంగాన్నే కాదు, చదివే పాఠకుల అంతరంగాన్నీ స్పృశించావు. మన పరిచయం అయినప్పుడు నువ్వు చూపించిన నీ మొదటి కథకి, దీనికీ ఎంత తేడా ఉంది. ఎంత ఎదిగావు రాగిణీ... బహుశ నీ అంత బాగా ఈ కథను నేను కూడా రాయలేనేమో... వెంటనే పంపించేసేయ్.. ఎలాంటి మార్పులు, చేర్పులు అవసరం లేదు...''

''నిజంగానా మోహన్... నమ్మలేకపోతున్నాను.''

''మంచి సంచలనాత్మక కథ అవుతుంది ఈ కథ... సరే నీకు చెప్పాగా అఖిల భారత రచయితల సమ్మేళనానికి మనం బయల్దేరి వెళుతున్నాం.. నువ్వు వస్తున్నట్లే కదా! రిజర్వేషన్ చేయిస్తాను ఇవ్వాళే...''

ఆగకుండా సాగుతున్న ఆ మాటల ప్రవాహానికి అడ్డుకట్ట వేసింది రాగిణి.

''వస్తాను మోహన్... కానీ ముందు మీరు వెళ్లండి... నేను ఆ రోజుకి చేరతాను.. అక్కడ మీకో సర్‌ప్రైజ్...''

''నిజంగానా... సరే సరే... ఒక్కటి మర్చిపోకు... అక్కడ మనం కలిసి తాజ్‌మహల్‌ని చూస్తున్నాం.'' ఉత్తేజంగా అన్నాడు మోహన్.

''తప్పకుండా సార్... మనం వెళుతున్నాం.. ఇది నా ప్రామిస్... సరేనా... ఒక బయల్దేరుదాం.''

అమ్మయ్య... ఇక ఢిల్లీలో ఈ మంచి మనిషి ముసుగు తీసేసి నా బాధలు, నా ప్రేమ ఇవన్నీ తాజ్‌మహల్ సాక్షిగా రాగిణికి చెప్పుకోవాలి అనుకుంటూ లేచాడు మోహన్.

***

సమావేశానికి ఒక రోజు ముందరే బయల్దేరి వచ్చాడు మోహన్. వసతులు బానే ఏర్పాటు చేశారు. రాగిణికి పక్క రూమే వచ్చేట్టు చూసుకున్నాడు. ఎక్కడ బస కల్పించింది, ఎలా రావాలో అన్ని వివరాలు తనకి మెయిల్ చేశాడు.

అదేమిటో ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఫోన్ తీయటం లేదు. మెసేజికి రిప్లై లేదు. మనసులో ఉన్నది, చెప్పాలా, వద్దా అన్న నిర్ణయం తీసుకోవటానికి చాలా కాలమే పట్టింది. నిర్ణయం తీసుకున్న తరవాత ఆ మనిషి అందుబాటులోకి రావటం లేదు. చిత్రంగా అనిపించింది మోహన్‌కి. సర్‌ప్రైజ్ ఉందంది రాగిణి... ఆ సర్‌ప్రైజ్ ఏమయి ఉంటుంది.... ఎంతాలోచించినా అర్థం కావటం లేదు. నెమ్మదిగా మోహన్‌లో అసహనం మొదలయింది.

మోహన్ అసహనాన్ని బ్రేక్ చేస్తూ కాలింగ్ బెల్ మోగింది. చిరాకును అణుచుకుంటూ తలుపు తీశాడు. ఆశ్చర్యం ఎదురుకుండా రాగిణి నిలబడి ఉంది. కోపం మిళితమైన ఆనందంతో ''రాగిణి నువ్వా'' అనే లోపలే రాగిణి వెనకే మరొక వ్యక్తి, ఒక చిన్న పిల్లాడు కూడా వచ్చారు. జరుగుతున్నదేమిటో అర్థం కాలేదు మోహన్‌కు...


పరిస్థితి అర్థం చేసుకున్నదానిలా రాగిణియే అంది ''ఢిల్లీలో మీకో సర్‌ప్రైజ్ న్యూస్ చెబుతానన్నా గుర్తుందా సార్..''

''సార్..?'' మోహనా వెళ్లిపోయి సార్ ఎప్పుడు వచ్చాడు అనుకున్నాడు మోహన్.

''ఇతను ఓహ్ కాదు ఈయన మా హస్బెండ్ అదే సార్ మావారు రాజేష్. ఇక వీడు మా చింటూ. ఇది నా కుటుంబం'' అంటూ ఇద్దర్నీ పరిచయం

కవిత

# కొత్త జననం కోసమే!



కోటానుకోట్ల జననాల తర్వాత
ఒక జననం గురించి
కొత్తగా చెప్పేదేమిటి

అసంఖ్యాక సూర్యోదయాల తర్వాత
తూరుపు ఎరుపెక్కడం గురించి
కొత్తగా చెప్పేదేమిటి

అనేకానేక వృక్షాలు వేళ్ళు తన్నుకుని నిలబడ్డాక
విత్తు భూమిని చీల్చుకుని మొలకెత్తడం గురించి
కొత్తగా చెప్పేదేమిటి

లెక్కలేనన్ని పిట్టలు ఎగిరిపోవడం చూశాక
పొదిగిన గుడ్డును పొటమరించుకుని
పక్షిపిల్ల బయట పడటం గురించి
కొత్తగా చెప్పేదేమిటి

తరతరాల కవిత్వ సృజన తర్వాత
ఒక కృతి ఆకృతి పొందడం గురించి
కొత్తగా చెప్పేదేమిటి

అయినా జననమెప్పుడూ కొత్తేకదా
జననమంటేనే కొత్తకదా
ఏ జననమైనా వినూత్న అనుభవం కదా
ప్రతి జననం
భూగోళం మీది తొలి జననంతో సమానం కదా

***

రెండు శరీరాలు ఒకటే అస్తిత్వం
రెండు గుండె చప్పుళ్ళు ఒక్కటే లయాన్వితం

లోలోపల గర్భగుడిలో
తెరవని రెండు కళ్ళు
బిగించిన రెండు పిడికిళ్ళు
అరిపాదాల అంచున పాలవేళ్ళు
వేళ్ళ చివరన నునులేత గోళ్ళు
చిన్న నోరు
అభ్యాసంలో జలస్తంభన యోగనిద్ర
నిర్దిష్ట కాల నిశ్శబ్ద ఫలదీకరణ ఫలదీకరణ ఫలదీకరణ
చివరిగా ఒక మెలకువ
ఉషోదయపు కువకువ

***

ప్రతి జననం
ప్రపంచానికొక కొత్త పరిమళం
అనుకుంటాం కానీ మనకోసం కాదు
కొత్త జననం కోసమే
పొద్దు పొడుస్తుంది గాలి వీస్తుంది
పూవు పూస్తుంది రుతువు మారుతుంది
అల్లంత దూరాన ఆకాశం వంగుతుంది
అక్కడ చేయి చాపితే చందమామ అందుతుంది

కొత్త జననం కోసమే
జల ఊరుతుంది ఏరు పారుతుంది
మంచు కురుస్తుంది వెన్నెల వెల్లివిరుస్తుంది
అడవిలో చెట్లు ఆకులు రాల్చుకుంటాయి
ఆకాశంలో పిట్టలు అతిథిని పోల్చుకుంటాయి

కొత్త జననం కోసమే
ఇంద్రధనుస్సు వంగుతుంది
వరదగుడి వేస్తుంది వాన పడుతుంది
ఒక చల్లటి సాయంత్రాన
ఏటి అలల మీద పూల పొత్తిళ్ళ మధ్య
వటపత్రం ఒకటి తేలియాడుతూ వస్తుంది

కొత్త జననం కోసమే
తూరుపు చుక్క పొడుస్తుంది
పడమటి గాలి వీస్తుంది
ఉత్తర ధృవం కరుగుతుంది
దక్షిణ సముద్రం దారి యిస్తుంది

కొత్త జననం కోసమే
పిడుగులు పడతాయి భూమి కంపిస్తుంది
సముద్రాలు పొంగుతాయి
యుద్ధం వస్తుంది దగ్ధం చేస్తుంది

ఇదంతా కొత్త జననం కోసమే కాదు
కొత్త జననం జయించడం కోసం కూడా

కొత్త జననం
తనను జయించడాన్ని
ప్రకృతి నిరంతరం పరిహసిస్తుంది
ప్రపంచం తరంతరం పరితపిస్తుంది

(అశ్నితల్లికి)

-కొప్పర్తి

చేసింది రాగిణి...

"సమయం వచ్చినప్పుడు నా ఫ్యామిలీ గురించి చెబుతాను అన్నావు, ఇదా తల్లీ..." మళ్లీ మనసు లోనే తిట్టుకున్నాడు మోహనా అనబడే మోహన్.

"నాకు తెలుసు సార్... ఏమిటి రాగిణి ఇంత గందరగోళంగా మాట్లాడుతోంది అని మీరనుకుంటున్నారని."

"ఈ రోజు నన్నొక సంచలన రచయిత్రిగా అందరూ గుర్తిస్తున్నారంటే దానికి కారణం మీరే సార్... అయితే నేను రచయిత్రిని అవ్వటానికి ఒక కారణం ఉంది. అది మీకు చెబితే కానీ నాకు తృప్తిగా ఉండదు."

రాగిణి ఉత్సాహానికి బ్రేకులు వేస్తూ "ముందు మీరందరూ లోపలకు రండి.. కొంచెం సెటిలవ్వండి. రాజేష్‌కు హలో చెప్పనీ... చింటూని చెంతకు తీసుకోనీ" అందర్ని రూంలోకి ఆహ్వానించాడు మోహన్.

"ఇప్పుడు చెప్పు ఈ సంచలన రచయిత్రి ఇప్పటి సంచలనం గురించి" లోలోపల ఉక్రోషం కప్పెస్తుండగా మోహన్ నవ్వు పులుముకుంటూ అడిగాడు.

"నాకు చిన్నప్పటి నుంచి కథలు రాయాలన్న కోరిక ఉండేది సార్... ఏవేవో ఎడా, పెడా రాస్తూ ఉండేదాన్ని పెన్ నేమ్‌తో... అది చూసి పెళ్లైన తరవాత ఈయనగారేమో ఉడికిస్తూ ఉండేవాడు. ఇద్దరం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లమే... కరెక్ట్‌గా సంవత్సరం క్రితం ఇలాగే కొత్త సంవత్సరం రోజున నాకో సవాలు విసిరాడు. "సంవత్సరం టైం ఇస్తున్నా.. కనీసం రెండు కథలైనా ఏవైనా పత్రికల్లో వస్తే నిన్ను రైటర్‌గా ఒప్పుకుంటాను." అని అదిగో ఇలా ఆ సవాలుతో మొదలైంది నా అన్వేషణ... రచయితగా మీకున్న పేరు నాకు తెలుసు.. మీరు నా అభిమాన రచయిత. నా అభిమాన రచయితని కలుసుకునే అవకాశంతోపాటు నిజంగా నా పేరు అచ్చులో చూసుకునే నా కలని నిజం చేసే అవకాశముందని ఏదో ఆశ... ఇక ఆ తరవాత అంతా మీకు తెలిసిందే... రెండు కథలు అనుకున్నదాన్ని పది కథలు రాయగలిగాను. ఈ రోజు సర్వభాషా కథకుల సమ్మేళనానికి మీతో కలసి పాల్గొనగలుగుతున్నాను. ఒకే దెబ్బకు రెండు పిట్టలు సరదాగా చెప్పాలంటే" మెరుస్తున్న కళ్లతో మిస్టరీని ఛేదించింది రాగిణి.

'రాజేష్ పిట్ట అవునో కాదో కానీ, నన్ను మాత్రం పిట్టలానే వేటాడావు' అనుకున్నాడు విలవిల్లాడుతూ మోహన్.

"రాగిణి అంతే నండీ... రెచ్చగొడితేచాలు దేన్నయినా సాధించే పట్టుదల ఉంది రాగిణికి" భార్యని మురిపెంగా చూస్తూ అన్నాడు.

"నా వైఫ్‌ని రచయిత్రి చేసినందుకు మీకు ఇంకోసారి నా ధన్యవాదాలు. మరి మేం మళ్లీ రేపు కాన్ఫరెన్స్‌లో కలుస్తాం సార్... ఇంక సెలవు తీసుకోమా" ముక్తాయింపుగా అన్నాడు రాజేష్.

భార్య భర్తలు కలిసి ఆడిన తోడు దొంగలాట నరాల్లోకి పాకుతూ ఉండగా "ఏమయినా రాగిణిలో స్పార్క్ ఉంది. తపన ఉంది. అవతల వాళ్లని తన్మయత్వంలో పడేసే నేర్పు ఉంది. తెలుగు కథని ప్రేమించే గుణం ఉంది." పొగడ్తో, తెగడ్తో అర్థం కాకుండా అంటూ, ముద్దులు మూటగట్టేలా ఉన్న చింటూ బుగ్గను పుణికాడు మోహన్.

"వస్తానండీ" అంటున్న ఆ కుటుంబాన్ని సాగనంపి సోఫాలో కూలబడ్డాడు. కొమ్ములు తిరిగిన మగాడైనా, చేయి తిరిగిన రచయితైనా, కండల మగధీరుడైనా ఆడదాని దగ్గర మాత్రం అందరిదీ ఒకే బుద్ధి, ఒకే ఆలోచన. సాహిత్యాన్ని కాచి వడబోశాననుకున్న తను ఎంత సిల్లీగా, చీప్‌గా ఆలోచించాడు. కింద నుంచి పైదాకా మగవాళ్లందరిది ఒకటే వక్రబుద్ధి అని మరోసారి నిరూపించాడు. ఆ జంట ఎంత అన్యోన్యంగా ఉంది. ఆ భర్త తన భార్య విజయాన్ని ఎంత మెచ్చుకోలుగా చూశాడు... ఎంత హుందాగా స్వీకరించాడు. మరి తను ఎప్పుడయినా లక్ష్మి గురించి అలా మాట్లాడాడా... ఆలోచించాడు... మొదటిసారిగా మోహన్‌ని ఒక అపరాధ భావన కమ్ముకుంది ఆ క్షణాన....

*

రచయిత సెల్ నెం: ***9177778844***

## మనమీదేనర్రోయ్!

సరసి



